జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 6 ఆగస్టు 2025 పేజీలు : 10




## సాగర్ ఎడమ కాలువ భద్రతకు... భరోసా ఏదీ..?



3

## సీఎం పదవి ఆయనకే...

# నిధులు కొడంగల్‌కేనా..

- అవసరమైతే మళ్లీ మునుగోడు ఉప ఎన్నికకు సిద్ధం
- మునుగోడుకు నిధిలివ్వకుంటే సెక్రటేరియట్ వద్ద రాస్తారోకో
- యుద్ధానికి పదివేల మంది సిద్ధంగా ఉండాలి
- నాకంటే జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారు
- నాకు మంత్రి ఇస్తానని కాంగ్రెస్ హై కమాండ్ మాట తప్పింది
- అధికార కాంగ్రెస్ పార్టీలో రాజగోపాల్ రెడ్డి రాజకీయ దుమారం
- సీఎం రేవంత్ పై  కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్





2

ముఖ్యమంత్రి పదవి ఆయనకే నిధులు కొడంగల్ కేనా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కొడంగల్ కు 5000 కోట్ల నిధులు కేటాయించడంతో తనకు నిద్ర పట్టడం  లేదన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి



వార్త 7లో

### ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ

# ప్రసవాల సంఖ్యను పెంచాలి

ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ
ప్రసవాల సంఖ్యను పెంచాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

పూర్తి 2లో

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు.





3

## దేశంలోనే హుజూర్‌నగర్ కోదాడలను ఆదర్శ నియోజక వర్గాలుగా తీర్చిదిద్దుతా... ఉత్తమ్

# సీఎం పదవి ఆయనకే... నిధులు కొడంగల్ కేనా..

## అవసరమైతే మళ్లీ మునుగోడు ఉప ఎన్నికకు సిద్ధం

## మునుగోడుకు నిదిలివ్వకుంటే సెక్రటేరియట్ వద్ద రాస్తారోకో

## యుద్ధానికి పదివేల మంది సిద్ధంగా ఉండాలి

## నాకంటే జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారు

## నాకు మంత్రి ఇస్తానని కాంగ్రెస్ హై కమాండ్ మాట తప్పింది

## అధికార కాంగ్రెస్ పార్టీలో రాజగోపాల్ రెడ్డి రాజకీయ దుమారం

## సీఎం రేవంత్ పై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 05, (ప్రజాజ్యోతి) : ముఖ్యమంత్రి పదవి ఆయనకే నిధులు కొడంగల్ కేనా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కొడంగల్ కు 5000 కోట్ల నిధులు కేటాయించడంతో తనకు నిద్ర పట్టడం లేదన్నారు. అవసరమైతే మునుగోడు లో మళ్ళీ ఉప ఎన్నికకు కూడా వెనకాడ బోనని కాంగ్రెస్ హై కమాండ్ ను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రాకపోవడంతో నిత్యం సొంత పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఏదో ఒక సాకుతో రాజగోపాల్ రెడ్డి విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఇటీవల ఓ పత్రిక వార్షికోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓనమాలు రాని వారు కూడా విలేకరులుగా చలామణి అవుతూ నిజమైన జర్నలిస్టులకు మచ్చ తేస్తున్నారని విమర్శించారు. అంతకుముందు 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తానే ఉంటానని రేవంత్ రెడ్డి ప్రకటించుకున్నారు. ఈ రెండు అంశాలపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రిని సోషల్ మీడియా ద్వారా విమర్శిస్తూ వస్తున్నారు. మంగళవారం ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా పదవి ఆయనకే నిధులు కొడంగల్ కేనా అని నిలదీశారు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ హై కమాండ్ మాట తప్పారని ధ్వజమెత్తారు. మునుగోడు అభివృద్ధికి నిధులు ఇవ్వకుంటే పదివేల మందితో సెక్రటేరియట్ ముందే రాస్తారోకోకు దిగుతానని హెచ్చరికలు చేశారు. మరో అడుగు ముందుకేసి అవసరమైతే మునుగోడులో మరో ఉప ఎన్నికకు వెనకాడ బోనని స్పష్టం చేశారు. దీనితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటలు సంచలనం రేపుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సొంత పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాజకీయ విమర్శలకు దిగుతుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. తాను బిజెపిలో ఉన్న సమయంలో తన వద్దకు వచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని నీకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చి పార్టీలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎల్బీనగర్ నుంచి తనను పోటీ చేయమని చెప్పినా మునుగోడు ప్రజలే నాకు ముఖ్యమని ఇక్కడి నుంచి పోటీ చేశానని, భువనగిరి పార్లమెంటు సభ్యుని ఒంటి చేత్తో గెలిపించాలని కాంగ్రెస్ హై కమాండ్ కు గుర్తు చేశారు. తాను రాకుంటే మునుగోడు తో పాటు పలువురు ఎమ్మెల్యేలు ఓడిపోయే వారిని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక పోయేదని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంత చేసినా తనకు మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. మంత్రి పదవి ఇచ్చినా ఇవ్వకపోయినా తాను మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. మంత్రి పదవి రాకపోవడంతో ఆగ్రహంతో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాటల ద్వారా ప్రభుత్వం పై, కాంగ్రెస్ నాయకులపై తన అక్కను అక్కడక్కడ సమావేశాలలో వెలగకుతున్నారు.

మునుగోడు ప్రజల అభివృద్ధి ముఖ్యం

వెనకబడిపోయిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లోని లచ్చమ్మ గూడెం లో 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించారు. చిమిర్యాల గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిపోయిన మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. విద్యా, విద్యుత్తు, ఆరోగ్యం, రోడ్లు కరెంటు, ప్రాజెక్టుల వంటి సమస్యల పరిష్కారం కోసమే నిరంతరం ఆలోచిస్తున్నట్టు తెలిపారు. ఈ అభివృద్ధి ని తానొక్కడి నే చేయలేనని తనకు సోదరునిగా పనిచేస్తున్న సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సహకారం ఉండాలన్నారు. తనతో పాటు అధికారులు, ప్రజలు, కార్యకర్తలు కూడా సహకరించాలని సూచించారు. అందరం కలిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని దీనికోసం ఎంతవరకైనా పోరాడుదాం అని వివరించారు.

### చర్లగూడెం ప్రాజెక్టు, రాచకొండ లిఫ్టును సాధిస్తాం

చర్లగూడెం ప్రాజెక్టు తో పాటు, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించడానికి రాచకొండ లిఫ్టును సాధిస్తానని రాజగోపాల్ రెడ్డి వివరించారు. రాచకొండ లిఫ్టు లేకుంటే ఈ రెండు మండలాలకు సాగునీరు సాధ్యం కాదని, ఎక్కడి నుంచి నీళ్లు రావని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని ఇప్పటికే 1800 కోట్లతో ఎద్దుల రిజర్వాయర్ పనులు కోసం టెండర్లు పూర్తయ్యాయన్నారు. రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ కు 1200 కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. రోడ్లు ,ప్రాజెక్టులు, విద్యుత్తు విద్యా తో పాటు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని వివరించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాయక్, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, మాజీ సర్పంచులు దోనూరు జయపాల్ రెడ్డి, కరెంటు శ్రీను నాయక్, కొండేటి నరసింహ, మానుపాటి సతీష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, ఎండి అక్బర్, ఏపూరి సతీష్ కుమార్, కుక్కల నరసింహ, ఉప్పల లింగస్వామి, పర్సనబోయిన నరసింహ, జక్కలి విక్రం, గుత్తా శేఖర్ రెడ్డి, పగిళ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

### ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ఆగస్టు 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డయాలసిస్ యూనిట్ ను ఇతర విభాగాలను సందర్శించి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రిలో ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి, ఐపి రిజిస్టర్ లను, ఏఎన్ సి రిజిస్టర్ లు తనిఖీ చేశారు. ఎక్స్ రే ప్లాంట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాగా ఎక్స్రే ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ నిధులనుండి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఐపి, ఇన్ పేషెంట్ల సంఖ్య అవుట్ పేషంట్ల సంఖ్యను పెంచాలని, అదేవిధంగా సాధారణ ప్రసవాలు సైతం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక



విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పారిశుద్ధ్యం, విద్య, భోజనం, వసతి సౌకర్యాలను పరి శీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, అంతే కాకుండా నాణ్యమైన భోజనంతో పాటు, గునాత్మక విద్యను అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ భద్రతకు... భరోసా ఏదీ..?

## పగిలిన లైనింగ్... కొట్టుకుపోయిన మట్టి...!

## నెర్రెలు బారి బలహీనమైన కాల్వ కట్టలు...!!

## ప్రతిపాదన దశలోనే మరమ్మతు పనులు

**మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ):**

పగిలిపోయి శిధిలమైన లైనింగ్.. మట్టి కొట్టుకుపోయి...నెర్రెలు బారి బలహీనమైన కాలువ కట్టలతో సాగర్ ఎడమ కాలువ ప్రమాద గంటికలు మోగిస్తుంది. ఏళ్లు తరబడి మరమ్మతులకు




నోచుకోక... పట్టించుకునే నాధుడు లేక కాలువ భరోసా ప్రశ్నార్ధకంగా మారింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో భాగమై ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలలో సుమారు 179 కిలోమీటర్లు



ప్రవహిస్తూ వేలాది ఎకరాలను సస్యశ్యామలం చేసేందుకు ఏర్పాటుచేసిన ఎడమ కాలువ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో శిధిలావస్థకు చేరుకుంది.ప్రకృతి కరుణించి ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కి నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఆశాజనకంగా వస్తున్న వరద ప్రవాహాల దృష్ట్యా సాగర్ ఎడమ కాలువకు అధికారులు నీటిని విడుదల చేశారు. సాగర్ ఎడమ కాల్వ లైనింగ్ దెబ్బతినడం, అక్కడక్కడ మట్టి కొట్టుకుపోయి కట్టలు బలహీనంగా మారడం అడ్డంకిగా మారాయి. 11 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యం ఉన్న ఎడమ కాల్వలో ప్రస్తుతం 9వేల క్యూసెక్కులు కూడా ప్రవహించే పరిస్థితి లేదు.

ముఖ్యంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో వహీరాబాద్ మేజర్ డివైడింగ్ డ్యాం నుండి వేములపల్లి మండల పరిధి వరకు గత దశాబ్ద కాలంగా అరా కోర మరమ్మత్తులతో అధికారులు మమా అనిపించడంతో ఎడమ కాలువ పరిధిలో సిమెంటు లైనింగ్ దెబ్బతిన్నది. అన్నపురెడ్డిగూడెం ఎల్ 11, ఎల్ 12 లిఫ్టుల సమీపంలో లైనింగ్ కొట్టుకుపోయి కట్టకు గండిపడే ప్రమాదం పొంచి ఉంది. ఇదే కాక ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 70 కిలోమీటర్ల పరిధిలో అనేక చోట్ల ఇలాంటి పరిస్థితి పొంచి





ఉంది. ఇప్పటికే గతంలో నిడమనూరు, వేములపల్లి మండలాల పరిధిలో ఎడమ కాలువ కు గండ్లు పడి వందల ఎకరాలలో పంట నష్టం జరిగిన దాఖలాలు ఉన్నాయి. తిరిగి అలాంటి దారుణ పరిస్థితులు వెలుగు చూడకుండా అధికారులు క్వాలకు తక్షణం మరమ్మతులు పూర్తిచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయకట్టు రైతులు వేడుకుంటున్నారు. సాగునీటి మంత్రి ఇదే ఉమ్మడిజిల్లా కు చెందినవారు అయినప్పటికీ సరైన సమాచారం లేక ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదు. గత నెలలో మిర్యాలగూడలోనే పెద్ద ఎత్తున అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రులు



అప్పటికప్పుడు మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. కానీ ఇంకా అవి ప్రతిపాదన దశలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పట్లో మరమ్మత్తులు ఏమీ లేకపోగా, రబీ సీజన్ నాటికైనా చేపడతారా అన్న ఆందోళనలో రైతాంగం ఉంది.

ఈ అంశంపై ఎన్ఎస్పి ఈ ఈ వెంకటయ్యను వివరణ కోరగా 60 కోట్ల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఇంతవరకు బడ్జెట్ కేటాయింపు జరగలేదని,వచ్చే సీజన్ నాటికి రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశంలోనే హుజూర్ నగర్ కోదాడలను ఆదర్శ నియోజకవర్గాలుగా తీర్చిదిద్దుతా...ఉత్తమ్

**హుజూర్ నగర్ ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**

కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ఆడిటోరియం నందు కోదాడ శాసన సభ్యురాలు ఎన్.ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందని తెలిపారు. ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందని అన్నారు. మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు. పులిచింతల వెనుక జలాలు ని ఉపయోగించుకొని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకి నీరు అందించటం జరుగుతుందని ఇప్పటికే 188.32 ఎకరాలకి భూ సేకరణ చేసి నష్ట పరిహారం అందించటం జరిగిందని జూలై 2026 నాటికి పూర్తి చేయాలని, పైపుల నిర్మాణం లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. పాలకీడు మండలం లో జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10,000 ఎకరాలకి 302.20 కోట్లతో డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.కోమటికుంట, గుండ్లపహాడ్ చెరువులకి నీరు వచ్చేలా కాలువ ఏర్పాటు కి పరిశీలించాలని అధికారులకి సూచించారు.బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకి 26.02 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి ఐతే శాశ్వతంగా నీరు అందించి పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 3200 ఎకరాలకి నీరు అందించేందుకు 31 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారు. మహంకాళిగూడెం, మంచ్య తండా ఎత్తి పోతల పథకాలకి మరమ్మతులు చేపించాలని అధికారులని ఆదేశించారు. బూరుగడ్డ చెరువు సర్వే చేసి కబ్జాలో ఉన్న వారిని తొలగించి సరిహద్దులు గుర్తించాలని తెలిపారు. తక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు స్మాల్, మీడియం లిఫ్ట్ ఇరిగేషన్ లు నిర్మిస్తున్నామని రైతుల నుండి సేకరించిన భూములకి నష్ట పరిహారం ఇస్తామని ,పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారు. – కోదాడ, హుజుర్ నగర్ లలో ఆధునికరణ బస్టాండ్ లకి పంద్రాగస్ట్ రోజున శంకుస్థాపన.... కోదాడ బస్ స్టాండ్ ని ఆధునికరణ బస్ స్టాండ్ గా నిర్మించుటకి 16.89 కోట్లు, హుజూర్ నగర్ నందు బస్ స్టాండ్ కొరకు 3.52 కోట్లతో మంజూరు చేశామని పంద్రాగస్ట్ రోజు కోదాడ, హుజూర్ నగర్ ఆధునికరణ బస్ స్టాండ్లకి శంకుస్థాపన చేస్తామని అధికారులు ఏర్పాటు చేయాలని 6 నెలల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ,పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకి ఆదేశించారు. గరిడేపల్లి, నేరేడు చర్ల, మేళ్లచెరువు బస్టాండ్ లలో పరి శుభ్రం చేసి టాయిలెట్స్ నిర్మించాలని కోదాడ– జానపాడు వయా మఠంపల్లి, నేరేడుచర్ల నుండి జానపాడు, చెన్నాయి పాలెం,యాత వాకిళ్ల, గానుగబండ, మోతే మండలం సిరికొండ లకి, కాపుగల్లు, యర్రవరం బస్సు ఏర్పాటు చేయాలని కాలేజీ విద్యార్థులు, బస్సు లు ఇబ్బంది పడుతున్నారని పలువురు సూచించగా మంత్రి కోదాడ డిపో కి ఎక్కువ బస్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# ఈ నెల 11 న వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాసభ

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్



**నల్గొండ ఆగస్టు 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీన చిట్యాల పట్టణ కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవింద నరేష్ అన్నారు. చిట్యాలలోని బిఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నకిరేకల్, మునుగోడు నియోజక వర్గాల ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్ కార్యకర్తల సమావేశం ఇరిగి శ్రీశైలం అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు. తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు, మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు. నకిరేకల్, మునుగోడు నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ మేడి శంకర్, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్, ఎండీ హైమత్ ఖాన్, ఏనూతుల బన్నీ, ఎరసాని గోపాల్, మాచర్ల సుదర్శన్, నక్క కృష్ణ, మేడి కృష్ణ, సామ రవీందర్ రెడ్డి, తుమ్మల లక్ష్మారెడ్డి, మెతరి రాములు, జెల్ల వెంకటేష్, కొత్త సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి



**తుంగతుర్తి, ఆగస్టు 5, (ప్రజా జ్యోతి):**

సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంతోష్ ప్రైవేట్ ఆస్పత్రులో సూర్యాపేట జిల్లా మాజీ గవర్నర్ కోనేరు నాగేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకొని ప్రస్తుత గవర్నర్ రేపాల మదన్మోహన్ ఆదేశాల మేరకు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోశాధికారి గుండ గాని రాము, కోఆర్డినేటర్లు ఓరుగంటి శ్రీనివాస్ ఎనగందుల సంజీవ ఎనగందుల గిరి డాక్టర్ వైలెన్ చారి, పులుసు వెంకటనారాయణ, ఓరుగంటి సుభాష్ ,గుజ్జ భాస్కర్ పాల్గొన్నారు.

# అన్నదానం మహా గొప్ప దానం



**చిలుకూరు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో నేషనల్ హైవే 167 పక్కన కాలవ వద్దులో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ప్రతి మంగళవారం భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే అభయ ఆంజనేయస్వామిగా చుట్టుపక్కల గ్రామాలలో పేరుపొందినది. ప్రతివారం సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారు చంద్రశేఖర్ ధర్మపత్ని రాజ్ కుమారి కుమారుడు సాయిరాం కుమార్తె స్రవంతి చండూరు గ్రామ వాస్తవ్యులు, మండపత్తి నవీన్ ధర్మపత్ని లిఖిత కుమారుడు వీరాజ్ హుజూర్నగర్ వాస్తవ్యులు. ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన దేవుడి యొక్క కృపకు పాత్రులు కాగలరని , ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు ,భక్తులు పాల్గొన్నారు.

## సిఐ ని సన్మానించిన బిఆర్ఎస్వి నాయకులు

ఆత్మకూరు ఎం ఆగస్టు 5(ప్రజా జ్యోతి)

ఆత్మకూర్ ఎం పోలీస్ స్టేషన్‌కి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ ఎస్.లింగయ్య ను ఆత్మకూరు పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు యాస మహేందర్ రెడ్డి నాతి మల్లికార్జున్ కూరెళ్ళ వినయ్ మాద నరేష్ పాల్గొన్నారు



# అమ్మ పాలు అమృతం

### కొత్తగూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న సూపర్వైజర్ ఖైరున్నిషా

**తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి):**



అమ్మ పాలు అమృతం లాంటివని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఖైరున్నిషా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని అన్నారు పుట్టినబిడ్డకు వెంటనే ముర్రుపాలు అందించాలని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మీబాయి ,శారద ,ఆయాలు పుష్ప, ఎలేంద్ర, చిన్నారులు ,తల్లులు తదితరు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు మేడిగడ్డ రిపేర్ చేతగాక బీఆర్ఎస్ పై అసత్య ఆరోపణలు :

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి):**

మేడిగడ్డ రిపేర్ చేతగాక ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక, కాలేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మండిపడ్డారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాలేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ను, హరీష్ రావును వేధించారని చూస్తే ప్రజాక్షేత్రంలో ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. బీసీ ఘోస్ కమిషన్ పూర్తి నివేదిక ను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ను ప్రజలకు తెలియపరచకుండా ప్రభుత్వం చెప్పదలుచుకున్న విషయాన్ని నివేదిక పేరుతో పేరుతో క్యాబినెట్ ప్రెస్ మీట్ లో ముఖ్యమంత్రి ప్రకటించడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలందరికీ క్లారిటీ వచ్చిందనీ అన్నారు.హరీష్ రావు చెప్పినదాన్ని ప్రజల్లో చర్చ పెట్టాలనీ, అన్నారు.కాళేశ్వరం కమిషన్ కాదు. కాంగ్రెస్ కమిషన్.కాంగ్రెస్ డ్రామాలు ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. కెసిఆర్ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి నీళ్లు అందించాలని గొప్ప ప్రాజెక్ట్‌ను డిజైన్ చేసి నిర్మాణం పూర్తి చేసిందన్నారు. కాళేశ్వరం తో రైతులకు మేలు జరిగిందని వెల్లడించారు.కాంగ్రెస్ గత 20 నెలలుగా హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. కాళేశ్వరం గొప్పతనం తెలంగాణ కు చెప్పడానికి కాంగ్రెస్ మరో అవకాశం ఇచ్చిందని వివరించారు. మాయ మాటలు చెప్పి, దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేస్తుందని, ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గొపగాని రమేష్, తడకమల్ల రవికుమార్, వెంకన్న, నల్లబెల్లి వెంకటేష్, పోడేటి లతీఫ్ తదితరులు ఇతరులు పాల్గొన్నారు.



# 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి,ఆగస్టు, 05 (ప్రజా జ్యోతి):**

మండలంలోని నర్సింహులగూడెం, రాందాస్ తండా, జాన్ తండా గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ మంగళవారం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో వారితో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కి గిరిజన దుస్తులు తొడిగి, తలపాగ కట్టి ఘన స్వాగతం పలికారు. అలాగే శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మరియు రాందాస్ తండా తాజా మాజీ సర్పంచ్ నీలా రవి నాయక్, నరసింహుల గూడెం మాజీ సర్పంచ్ కాటం వెంకటయ్య బెల్లంకొండ నాగరాజు,



జాన్ తండా గ్రామ శాఖ అధ్యక్షుము సుధాకర్ నాయక్, మండల నాయకులు శ్రీను నాయక్, జమ్లా నాయక్, నాంపల్లి టౌన్ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ ,మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, సుదర్శన చారి ,యూత్ కాంగ్రెస్ నాయకులు గాదేపాక నాగరాజు, చత్రపతి, కోరే శివ, బిక్షం మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లు సీజ్

భూదాన్ పోచంపల్లి, అగస్ట్ 05 (ప్రజాజ్యోతి) గతంలో పక్కా దారి పడుతున్న గృహ అవసర సిలిండర్లు అనే కథనం ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైనది. మంగళవారం రోజున సివిల్ సప్లై జిల్లా అదికారుల ఆదేశాల మేరకు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ బాలమణి ఆర్ఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అక్రమంగా వినియోగిస్తున్నా 14 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేయడం జరిగింది. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని వివిధ హోటల్స్ తో పాటు చికెన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి కమర్షియల్ సిలిండర్లకు బదులు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్న వారి వద్ద నుండి 14 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

## పండుగల విశిష్టతలు బాల్యంనుండే నేర్పించాలి- మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ

**భూదాన్ పోచంపల్లి, అగస్ట్ 05 (ప్రజాజ్యోతి)**

నేటి విద్యార్థులకు పండుగల విశిష్టతలు బాల్యంనుండే నేర్పించాలని మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ అన్నారు. మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు భోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర పండుగ అయిన భోనాల ఉత్సవాలు పాఠశాలలో జరగడం ఆనందకరంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతులు మధు బాబు ఉపాధ్యాయులు సంగీత, పద్మ, కృష్ణ, రేణుక, పల్లవి, లలిత, జయమ్మ, భాగ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## –సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి

**హుజూర్ నగర్ ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**

ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ లో జరిగే సిపిఐ తెలంగాణ నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో జరిగిన నియోజకవర్గస్థాయి సిపి జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కౌసల్ సభ్యులు మండల కార్యదర్శిలు ప్రజాసంఘాల జిల్లా స్థాయి అధ్యక్ష కార్యదర్శుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల విధానాలతో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను కార్మికుల హక్కులు హరించే నాలుగు కార్మిక కోడ్ లను విద్యా కార్పోరేటీకరణ చేసే కుట్రలో భాగంగా నూతన విద్యా చట్టాన్ని అలాగే విద్యుత్ చట్టాన్ని టెలిఫోన్ చట్టాలు తేవడంతో పాటు ప్రభుత్వం రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయడంలో దేశంలో నిరుద్యోగులను పెంచుతున్నారని ప్రజా పంపిణీ వ్యవస్థ రద్దుచేసి ప్రజా రవాణా రద్దు లాంటిఅనేక ప్రజా వ్యతిరేక విధాలపై కమ్యూనిస్టు పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు భారతదేశంలో 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో మత సామరస్యం కోసం లౌకిక రాజ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీగా ఉన్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 19వ తేదీ కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం మహారాజా గార్డెన్స్ లో ప్రారంభం కాబోతున్నాయని ఈ మహాసభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా తోపాటు నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి డాక్టర్ కే నారాయణ పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు అధ్యక్షత వహించగా, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు గుండు వెంకటేశ్వర్లు దేవరం మల్లీశ్వరి పోకల వెంకటేశ్వర్లు కందుల వెంకటేశ్వర్లు ముళ్ళ జానయ్య యల్లావుల రమేష్ పాల్గొన్నారు




# ఆసరా పింఛన్ల గడువు పెంచండి

**నాంపల్లి,ఆగస్టు, 05 (ప్రజా జ్యోతి):**

ఆగస్టు నెల నుంచి నూతనంగా ముఖ ఆధారిత ప్రకారం ఆసరా పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని, కంటి సమస్య వున్నవారికి పింఛన్ గుర్తింపు నమోదు కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నందున ఇట్టి అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పింఛన్ అందించే ప్రక్రియ ఈనెల నాల్గవ నాటికీ ముగింపు చేయకుండా ఆసరా ఫించన్ల గడువు పెంచి రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ దారులకి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో అందించే ఆసరా పింఛన్లు రెండు శాతానికి మించి పంచాయతీ కార్యదర్శులు అంతటికేషన్ చేయడం లేదని, దింతో పలువురు పింఛన్ దారులు కన్నీటి పర్యంతం చెందుతున్నారని తెలిపారు.

# అర్థం కృష్ణవేణికి నివాళులు



**నార్కట్ పల్లి, ఆగస్టు5( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కిరాణా వ్యాపారి అర్థం సత్యనారాయణ సతీమణి కృష్ణవేణి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె పార్థివదేహానికి నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్ మృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సమద్, సంపత్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి.

**నాగారం ఆగస్టు 05 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన ఏకేఎల్ లాజిస్టిక్స్ ప్రైవేట్ బస్సుల అదినేత బచ్చు ప్రభాకర్ - సరళ దంపతులు 2లక్షల పై వ్యయంతో ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణం పూర్తి చేసి మంగళవారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏకేఎల్ లాజిస్టిక్స్ ప్రైవేట్ బస్సుల అదినేత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావనతో నడుచుకోవాలని,భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తాయని పుట్టిన ఊరికి ఏదో ఒక రూపంలో గ్రామ అభివృద్ధికి నా వంతు తోచినంత సహాయం చేస్తానని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు.



# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక.....

### అధ్యక్షుడిగా బైరు పంగు విజయ్.....

### ప్రధాన కార్యదర్శిగా గురిజాల వెంకన్న.....

**మోతె ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):**



మోతె మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గా బైరపంగు విజయ్ కుమార్ మాదిగ ను ఏన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ భవిష్యత్ ఉద్యమ పోరాటలలో భాగంగా సంబ్బంద వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయడంతో పాటు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను గ్రామ స్థాయిలో సంస్థాగతంగా బలోపేతం చేయటంలో భాగంగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ , ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా ఇంచార్జ్, ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో మోతె మండల కమిటీని ప్రకటించటం జరిగినది.అధ్యక్షులుగా బైరపంగు విజయ్ కుమార్ మాదిగ,అధికార ప్రతినిధి యాతాకుల ప్రభాకర్ మాదిగ,ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న మాదిగ, ఉపాధ్యక్షులు,దైద శ్రావణ్ మాదిగ . ఇరుగు శ్రీకాంత్ మాదిగ.గజ్జి శ్యాంసుందర్ మాదిగ,సంద్ర లింగయ్య మాదిగ, 5. నల్లాల శ్రీనివాస్ మాదిగ, 6. పడిశాల శంకర్ మాదిగకార్యదర్శులుదున్నపోతుల వీరమల్లు మాదిగ, ఉబ్బపెల్లి రాంచందర్ మాదిగ .ప్రచార కార్యదర్శి . కొండా ప్రకాష్ మాదిగ. గంట లక్ష్మణ్ మాదిగ, గౌరవసలహాదారుగా కంకణాల శ్రీనివాస్ మాదిగ. దోసపాటి యేసు మాదిగ . పొడపంగి దేవయ్య మాదిగ.సహాయ కార్యదర్శి కిన్నెర రమేశ్ మాదిగ, ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బైరపంగు విజయ్ మాదిగ మాట్లాడుతూ మాకు మా అందరి ఎన్నికకు సహకరించిన. మా యెక్క ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా , నియోజకవర్గ, ఎమ్మార్పీఎస్ నాయకులకు పెద్దమనుషులకు ధన్యవాదాలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆశయం కోసం ఉద్యమంలో పాల్గొంటూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వారు చేపట్టే ప్రతి పోరాటంలో శక్తి వంచన లేకుండా ఉద్యమిస్తామని తెలియజేశారు .మాట్లాడుతూ ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు యతాకుల ఎల్లయ్య మాదిగ, మారపంగు రామజన్ మాదిగ, గట్టిగుండ్ల రాము మాదిగ, ఏర్పుల సాయి కృష్ణ, మాదిగ , కంకణాల శీను మాదిగ, కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 05 (ప్రజాజ్యోతి)**




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి మండల పట్టణ విస్తృత స్థాయి సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, నెలికంటి జంగయ్య, సామ జంగారెడ్డి, బోయపల్లి పుష్పలత, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ నాయకులు కోట రమేష్, వాకిటి పద్మారెడ్డి, వారాల వీరారెడ్డి, కంజర్ల అశోక్ , బాత్క బిక్షపతి, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, కోట భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 7న గోవా రాష్ట్రంలో అఖిలభారత ఓబీసీ మహాసభ

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 05, (ప్రజాజ్యోతి) : ఈనెల 7న అఖిలభారత ఓబీసీ మహాసభ గోవా రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లేపల్లి లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. మంగళవారం పుట్టపాక గ్రామంలో అఖిలభారత ఓబీసీ మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ మహాసభ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లుగా తెలిపారు. ఆ మహాసభకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి బీసీ కుల సంఘ సభ్యులు హాజరవుతారని తెలిపారు. మహాసభలో తెలంగాణ రాష్ట్రం నిర్వహించిన కులగణన కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని డిమాండ్ ను చేయనున్నట్లు తెలిపారు

# సెల్ఫీ దిగుతూ వంతెన పైనుంచి కృష్ణా నదిలో పడ్డ యువకుడు

### ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన స్థానిక సీఐ

### కృష్ణానది విహారయాత్రలో ఘోర విషాదం

**నాగార్జునసాగర్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ విహారయాత్రకు వెళ్లిన శివ, అనే యువకుడు ఫోటో దిగుతు వంతెన పైనుంచి కృష్ణా నదిలో పడి గల్లంతయ్యారు.మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు,యువకుని మృతదేహం కొరకు స్థానిక సీఐ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య,హాలియా ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తో ముమ్మరంగా గాలింపు,చర్యలు చేపట్టారు,స్థానిక సీఐ తెలిపిన వివరాల ప్రకారం,సోమవారం రంగారెడ్డి జిల్లా,మంచాల్ మండలం,జపాల్ గ్రామానికి చెందిన,మంథని శివ,అనే యువకుడు,తన ముగ్గురు స్నేహితులుప్రసాద్,గణేశ్,శివ,నర్సింహా తో కలిసి నాగార్జున సాగర్ విహారయాత్రకు వచ్చారు,పైలాన్ కాలనీలో నూతన వంతెన పై మొబైల్ లో ఫోటో దిగుతూ మంథని శివ,తండ్రి,కొమరయ్య,వయసు,23 అనే యువకుడు సోమవారం సాయంత్రం సుమారు,7గంటల సమయంలో వంతెన పైనుంచి కృష్ణా నదిలో పడి గల్లంతయ్యాడని తెలిపారు, మంగళవారం మృతుని తండ్రి కొమరయ్య,ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు,మృతదేహాన్ని గాలింపు చర్యల్లో భాగంగా మంగళవారం స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య, మరియు,ఎన్డీఆర్ఎఫ్,సిబ్బంది,స్థానికపోలీస్ సిబ్బంది,మత్స్యకారులతో కలిసి ముమ్మరంగా కృష్ణా నదిలో గాలింపు చర్యలు చేపడుతున్నారు.



# నీలి నాలిక వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి మండలం, ఆగష్టు 05(ప్రజా జ్యోతి)**

నీలి నాలిక వ్యాధి నివారణ టీకాలను గొర్రెలు ,మేకల పెంపక దారులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బ్లూ టంగ్ వ్యాధి నివారణ టీకాలను గొర్రెలు, మేకలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలలో వైరస్ వల్ల ప్రాబ్లం ఈ వ్యాధి చెందుతుందని, ఈ వ్యాధి సోకిన జంతువులకు నాలిక నీలం రంగులోకి మారుతుందని, నోటిలో పుండ్లు రావడం, జ్వరం లాలాజలం కారడం కాళ్లలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయని వ్యాధి రాకుండా వ్యాక్సిన్ ముందస్తుగా గొర్రెల ,మేకల కాపరదారులు వేసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలలో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేందర్ రెడ్డి, సామ్మోద్దీన్ , వి ఏ ప్రవీణ్, గొర్రెల కాపలదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఘన స్వాగతం:

**- మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి**



**చౌటుప్పల్ ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి )**

చౌటుప్పల్ మండలం ఎనగంటి తండా గ్రామపంచాయతీ పరిధిలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభానికి వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఘన స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులను విడుదల చేసేలా ప్రభుత్వానికి వివరించాలని కోరారు. సనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గత సర్పంచుల పెండింగ్ బిల్లుల ను విడుదల చేసేందుకు ప్రభుత్వానికి నివేదిస్తానని హామీ ఇచ్చారు.

### మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం

**మునగాల జులై 5 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం ముద్దుల చెరువు స్టేజి సమీపంలో సోమవారం మరణించిన 150 గొర్రెలకు మంగళవారం సూర్యపేట జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక మునగాల ,రేపాల పశువు వైద్య డాక్టర్ల సహకారంతో పోస్టుమార్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోస్టుమార్టం రిపోర్టు ద్వారా గొర్రెలు ఎలా చనిపోయాయో నిర్ధారణంగా వస్తుందని ఆయన అన్నారు.

# నేర నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

**అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**సరియైన పత్రాలు లేని 120 మోటర్ సైకిల్స్,పది ఆటోలు,15 ఆవు దూడలు సీజ్**



**నల్గొండ ఆగస్టు 5(ప్రజా జ్యోతి)**

నకిరేకల్ పట్టణ పరిధిలో ఈ రోజు తెల్లవారు జామున నల్లగొండ డీఎస్పీ ఆధ్వర్యంలో 5 మంది సీఐలు 20 ఎస్సై లు టీ జి ఎస్ పి సిబ్బంది 50 మందితో మొత్తం కలిపి 300 మంది పోలీస్ సిబ్బందితో దాదాపు 350 ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా సరియైన పత్రాలు లేని మొత్తం 130 వాహనాలు పట్టుబడగా, వీటిలో 120 ద్వి చక్ర వాహనాలు,10 త్రీ చక్ర వాహనాలు,08 మంది అనుమానితులను గుర్తించడం జరిగిందని ఇందులో ఒక ఆస్తి సంబంధిత నేరస్తున్నీ అదుపులో తీసుకోవడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ఇతర దేశాలు నేపాల్ నుంచి వచ్చిన ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది వీరిని ఆధారాలను చెక్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక షెడ్ లో అక్రమంగా ఉంచిన 15 ఆవు దూడలు పట్టుబడి చేయడం జరిగిందనీ వీటిని చట్టప్రకారం గోశాల కు తరలించడం జరుగుతుందని అన్నారు. అలాగే 18 గంజా సేవించినట్లుగా అనుమానితులను అదుపులోకి తీసుకొని వీరందరికీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటి కాంటాక్టు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈ రోజు నకిరేకల్ పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో,ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఆద్దెలకు ఇవ్వాలని సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం కృషీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గంజాయిని ఆరికట్టడం కోసం మూడు దశల్లో కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు,విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తప్పుడు డాక్యుమెంట్లతో ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి,సీఐలు రాఘవరావు, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

# న్యాయవాదులకు క్రీడలపోటీలు ప్రారంభించిన జిల్లా జడ్జి వేణు



**మిర్యాలగూడ,ఆగస్టు05,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించికొని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ ఆధ్వర్యంలో క్యారం బోర్డ్, చెస్ తదితర క్రీడలను మంగళవారం ముఖ్య అతిధి ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు ప్రారంభించారు. ప్రతి జాతీయ పండగల సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రీడల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, గేమ్స్ సెక్రటరీ కొంక వెంకన్న, ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్, పద్మయ్య, గంగాభవాని, కస్తూరి నాగేందర్, ఎండి.ఇబ్రహీం, జె.శ్రీనివాస్, పూసపాటి పరమేష్, రాయారపు భాస్కర్ నాయుడు, అలుగుబెల్లి భూపతిరెడ్డి, స్వరాజ్యం. ఆస్మా, నాగరజు, కిరణ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

**రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ఓటరు జాబితాను అప్డేట్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గ్రామీణభివృద్ధి, తదితర అంశాలపై సమీక్ష**



**నల్గొండ ఆగస్టు 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సందర్భంగా ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయడంతో పాటు, ఎవరైనా లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత లేనట్లయితే స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ఓటరు జాబితాను అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామీణభివృద్ధి, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ వెంకయ్య, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, గనుల శాఖ ఏ డి శామ్యూల్ జాకబ్, తదితరులు హాజరయ్యారు.



# నా హస్త వాసి వల్లే అధికారం వచ్చింది

**లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం..**

**సబ్ స్టేషన్ ఏర్పాటు**

**ఎనగంటి తండాలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**చౌటుప్పల్ ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి )**

నా హస్తవాసి మంచిది కాబట్టే అధికారుల్లోకి వచ్చామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం ఎనగంటి తండా గ్రామ పంచాయతీ పరిధిలో 33/11కేవీ విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి అయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సబ్స్టేషన్ నిర్మాణం పూర్తి అయితే చుట్టుపక్కల గ్రామాలకు, రైతులకు లో వోల్టేజ్ సమస్య తీరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,ఎస్ఈ సుదీర్ బాబు ,డిఈ మల్లికార్జున్, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఏడి పద్మ, ఏఈ సతీష్, నాయకులు మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్లు పబ్బు రాజు గౌడ్, కొలను శ్రీనివాస్ రెడ్డి, బక్క స్వప్న శ్రీనాథ్, సూర్వి నరసింహ గౌడ్, నాయకులు వరకాంతం జంగారెడ్డి, సురుగు శ్రీనివాస్, అర్థ వెంకటరెడ్డి, ఆంగోత్ శ్రీనివాస్ నాయక్, మాచర్ల సంతోష్ కుమార్, ఎర్రగుంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



**పెన్ పహాడ్ ఆగస్టు 5(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలో ధూపహాడ్ గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరాలు జిల్లాలో వివిధ మండలాలలో తో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది , మంగళవారం ట్రస్ట్ వారి సహకారంతో పశు సంవర్ధక శాఖ సూర్యాపేట వారు దూపహాడ్ గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి శిబిరం ను సూర్యాపేట జిల్లా పశు వైద్య అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి డా.డి శ్రీనివాసరావు ప్రారంభించి ఈ కార్యక్రమం లో సత్యసాయి సేవ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి సుబ్బారావు, లక్ష్మారెడ్డి, రాజేష్, మరియు ఆ సంస్థ సభ్యులు , పెన్పహాడ్ మండల పశు వైద్యధికారి డా. అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యధికారి డా.ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పొనుగోడు పశు వైద్యాధికారులు డా.జయసుధ, డా.శ్రీకాంత్ మరియు సిబ్బంది గోపాల మిత్రలు సైదులు, అలీ, నగేష్, వెంకన్న పాల్గొన్నారు, ఉచిత పశు వైద్య శిబిరంలో 55 గేదలకు,10 పశువులను వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు, 20కేజీల ఖనిజా లవణం, 20లీటర్లు కాల్షియమ్ ను పాడి రైతులకు పంపిణి చేయటం జరిగిందని తెలిపారు.

# మహా పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

## శ్రీనివాసునికి 108 కలశ అభిషేక మహోత్సవం





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి)**

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవ కార్యక్రమాలు మంగళవారం తో ఘనంగా ముగిశాయి. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు సాయంత్రం తో ముగిసాయి. యాగశాలలో ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు మూల మంత్ర హోమములు యజ్ఞచార్యులు హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. తదనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 108 కలశములతో పాలు పెరుగు తేనె నెయ్యి పండ్ల రసాలు ఇతర సుగంధ ద్రవ్యములతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించి యజమానులకు పవిత్ర మాలలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు సంకర్షణచార్యులు శ్రీహరిచార్యులు ఫణి కుమార్ ఆచార్యులు రాఘవాచార్యులు రామానుజాచార్యులు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేలమర్రి రోడ్డు వద్ద అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలి.

**మునగాల ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):-**

నేలమరి స్టేజ్ మాధవరం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని అలాగే మాధవరం నుండి నేలమర్రి వరకు డబల్ రోడ్డు నిర్మించాలని ఆర్జీఎల్ ఫౌండేషన్ అధ్యక్షులు సామాజిక వేత్త రామ్ పంగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ నేలమర్రి స్టేజి వద్ద అండర్ పాస్ లేకపోవడం వలన రోడ్డు దాటుతుండగా సుమారుగా 20 మందికి పైగా మరణించారు.జాతీయ రహదారి నిర్వాహకులు జిఎంఆర్ సంస్థ వారికి ఎన్నోసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందనీ,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం స్పందించి మాధవరం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేసి మాధవరం నుండి నేలమర్రి వరకు డబల్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ,గౌరవ మంత్రి స్పందించి వెంటనే మా నేలమర్రి గ్రామానికి డబల్ రోడ్డు మరియు మాధవరం వద్ద అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని మాధవరం గ్రామ, నేలమరి గ్రామ ప్రజలు కోరుతున్నారు

# గత ప్రభుత్వం మిషన్ కాకతీయ అని చెప్పి వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టారు

### కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనిచేసే వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు

### గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలేదు

### చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలి

### చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకు అప్పగిస్తాం

### కబ్జాకు గురైన చెరువులను సర్వే చేసి హద్దులను ఫిక్స్ చేయాలని ఆర్డీవోకు ఆదేశం

### మార్నింగ్ వాక్ లో చెరువుల పరిశీలనలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, ఆగస్టు, 05, (ప్రజా జ్యోతి)**



నీరు సకల కోటి ప్రాణాలకు జీవనాధారమని మనిషి జీవన విధానం చెరువుల చుట్టూ అల్లుకుని ఉందని అన్నారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఉదయం మునుగోడు మండలంలోని సోలిపురం లో సమస్యలు తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్ చేశారు... కబ్జాలకు గురైన సోలిపురం చెరువును పరిశీలించారు.. మునుగోడు నియోజకవర్గంలో వర్షపు నీటి పైన ఆధారపడి రైతాంగం వ్యవసాయం చేసుకుంటారని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచుకోవడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవలసి బాధ్యత మనందరి మీద ఉందన్నారు , గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలేదన్నారు ప్రతి చినుకుని ఒడిసి పట్టుకొని చెరువులు నిండేలా చేసుకుంటే నిండిన చెరువు ద్వారా మూడు నాలుగు సంవత్సరాల వరకు వ్యవసాయం చేసుకోవచ్చని, చెరువులు నిండుగా ఉండటం వల్ల భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అన్నారు కబ్జాకు గురైన చెరువు భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకే అప్పగిస్తామని చెరువుల మార్నింగ్ వాక్ లో గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అన్నింటిని విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు.. సోలిపురం వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించిన ఆయన గ్రామాల్లోని చిన్నచిన్న సమస్యలకు ప్రతిసారి పోలీస్ స్టేషన్లకు వెళ్ళొద్దని , గ్రామ పెద్దలందరూ కూర్చొని మాట్లాడి సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు... మనం బ్రతకాలి మన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా బ్రతకాలని ఆలోచనతో ప్రతి ఒక్కరూ జీవన విధానాన్ని కొనసాగించాలన్నారు.. ప్రతి చిన్న విషయానికి పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగడం వల్ల సమయం ఖర్చు వృధా అవుతుందన్నారు. గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా చెరువుల పునర్నిర్మాణ యజ్ఞంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలోచండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, ఇంచార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, సర్వేయర్ నాగేశ్వరరావు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయి లో పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి):**

భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూ సమస్యను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.మంగళవారం సూర్యాపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భూభారతి అర్జీలపై అధికారుల బృందాలు గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని,అర్హులకు నూతన రేషన్ కార్డును కూడ త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ భూ భారతి రెవిన్యూ సదస్సుల ద్వారా 1758 అర్జీలు వచ్చాయని 369 అర్జీలను ఎంక్వయిరీ చేయనైనదని వాటిలో 34 అర్జీలను పరిష్కరించడం జరిగిందని మిగిలిన వివిధ దశలో ఉన్నాయని అదనపు కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సి.హెచ్. కృష్ణయ్య,డి టి లావణ్య,సీనియర్ అసిస్టెంట్ కపిల్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ ఒకరికి 1 రోజు జైలు శిక్ష మరియు రూ.2000 జరిమాన..యస్ ఐ ఏడుకొండలు




**సూర్యాపేట టౌన్,ఆగస్టు 05(ప్రజాజ్యోతి)**

:మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట 1 టౌన్ పి యస్ యస్ ఐ ఏడుకొండలు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట 1వ,పట్టణం లో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ముగ్గురు పట్టుబడినట్లు యస్ ఐ ఏడుకొండలు తెలిపారు.పట్టుబడిన ముగ్గురిని 05-08-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా మిగతా ఇద్దరికి రూ.1500/-లు జరిమాన విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు సూర్యాపేట 1వ పట్టణ యస్ ఐ ఏడుకొండలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక......

**అధ్యక్షుడిగా బైరు పంగు విజయ్.....**

**ప్రధాన కార్యదర్శిగా గురిజాల వెంకన్న.....**

**మోతె ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):**

మంగళవారం మోతె మండల కేంద్రంలో స్వస్తిక్ ఫంక్షన్ హాల్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనల మేరకు, జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి వెంకటేశ్వర్ల, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు,ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా భైర్పంగు విజయకుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గురజాల వెంకన్న మాదిగ, ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ భవిష్యత్ ఉద్యమ పోరాటలలో భాగంగా సంబ్బండ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయడంతో పాటు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను గ్రామ స్థాయిలో సంస్థాగతంగా బలోపేతం చేయటంలో అన్ని విధాలుగా ముందుంటామన్నారు. అలాగే మా యొక్క ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా , నియోజకవర్గ, ఎమ్మార్పీఎస్ నాయకులకు పెద్దమనుషులకు ధన్యవాదాలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆశయం కోసం ఉద్యమంలో పాల్గొంటూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వారు చేపట్టే ప్రతి పోరాటంలో శక్తి వంచన లేకుండా ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు యతాకుల ఎల్లయ్య మాదిగ, మారపంగు రామజన్ మాదిగ, గట్టిగుండ్ల రాము మాదిగ, ఏర్పుల సాయి కృష్ణ, మాదిగ , కంకణాల శీను మాదిగ, కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

**కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ**

**అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం**

**తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది**

**తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్**

**ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు**



**హైదరాబాద్,**

కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు-చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమీషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమీషన్లు. రాష్ట్ర మంతా కమీషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఎస్‌ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.